# మంచి వార్త

## రాజ్యాంగమూ యంత్రం లాంటిదే..!




**భారత** రాజ్యాంగ స్వభావం ఎలాంటిదన్న విషయాన్ని పక్కన పెడితే, దేశాన్ని ప్రజా ప్రతినిధులు ఎలా పాలిస్తున్నారన్న దానిమీద దేశ సంక్షేమం ఆధారపడి ఉంటుంది. పరిపాలించే వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఒక దేశం దానికి తగిన ప్రభుత్వాన్ని మాత్రమే కలిగి ఉంటుందన్నది అంత పసలేని మాట. ఇక కొంతమందికి రాజ్యాంగంలోని కొన్ని విషయాల మీద ఏదో ఒక అంశంలో ఆక్షేపణలు ఉన్నాయి. అయితే, దేశంలో, దేశ పరిస్థితుల్లోనే లోపాలు ఇమిడి ఉన్నాయి. అందువల్ల ఎన్నికైన వాళ్లు సమర్థులు, సౌశీల్యం కలిగిన వాళ్లు, చిత్తశుద్ధి కలిగిన వాళ్లయితే.. లోపభూయిష్టమైన రాజ్యాంగాన్ని కూడా ఉత్తమమైందిగా చేస్తారు. వాళ్లలో ఈ గుణాలు లేకపోతే మాత్రం రాజ్యాంగం ఏ విధంగానూ ఉపయోగపడదు. రాజ్యాంగం కూడా యంత్రంలా నిర్జీవమైన వస్తువు. దీనిని నియంత్రించి, నిర్వహించే వారివల్ల ఇది జీవం పొందుతుంది. భారతదేశానికి నేడు దేశ ప్రయోజనాలకు పెద్దపీట వేసే వాళ్లు తప్ప మరింకేదీ అవసరం లేదు. మన జీవితాల్లోని వివిధ అంశాల మూలంగా దేశంలో ఒక విచ్ఛిన్నకర పరిణామం తలెత్తుతున్నది. మనం మత, కుల, భాష, ప్రాంతీయ... ఇలా ఎన్నో విభేదాలు కలిగి ఉన్నాం. వీటిని నియంత్రించడానికి దృఢ స్వభావం, దార్శనికత కలిగిన వాళ్లు అవసరం. సంకుచితమైన ఆలోచనలతో వర్గాలు, ప్రాంతాల కోసం దేశ విశాల ప్రయోజనాలను బలిపెట్టని వాళ్లు, వీటికి అతీతంగా వ్యవహరించే వాళ్లు కావాలి. ఇలాంటి వాళ్లను సమాజమే సృష్టిస్తుంది. స్వాతంత్ర్యోద్యమ పోరాట అనుభవాల నుంచి ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాను.

**- డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్**

రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా ముగింపు ఉపన్యాస భాగానికి స్వేచ్ఛానువాదం

## వైతాళికుల వాణి

స్వాతంత్ర్యం అనేది ఏ కొద్దిమంది కోసం మాత్రం కాదు. అది అందరిదీ.

• **డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్**
(భారతదేశ తొలి రాష్ట్రపతి)

## క్యా సీన్ హై!

